**చిత్రకవిత**

**శాంతి**

సర్వ మానవాళి సమానత్వమని
వసుధైక కుటుంబమని
వట్టి మాటలెందుకు?
అవసరమైన సహాయం
అణా పైసా తీసుకోకుండా చేసినప్పుడు
నీవుండే వీధిని నీ ఇంటిగా పరిగణించినప్పుడు
నీ పక్కవాడికి నీవు ఆత్మీయుడవైనప్పుడు
అదే..మార్పుకి శ్రీకారమవుతుంది
విశ్వమానవ కళ్యాణానికి నాందీ గీతమవుతుంది
మార్పన్నది మెజీషియన్ కర్రతో వచ్చేది కాదు
నిద్రలో కల కనేది కాదు
చేయీ చేయీ కలపడం
అందరూ ఒకటవడం
అన్న ఊహే మనకి ఊపిరి పోయాలి
ఉత్ప్రేరకం కావాలి
అప్పుడు మానవుడే మహనీయుడు
జగమంతా మహాత్ములు..మదర్ థెరెస్సాలే!
యుద్ధమన్నది విగత జీవవుతుంది
సర్వత్రా
స్వేచ్ఛాయుత కపోతాలే
శాంతి..శాంతి..శాంతి!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

**చిరునామా:**

**ప్లాట్ నం:B-40**

**రోడ్ నం:4**

**జె జె నగర్**

**సైనిక్ పురిపోస్ట్**

**సికింద్రాబాద్**

**500 094**
**సెల్: 9393981918**